

ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్. పక్కన అభ్యర్థి హరిప్రియ, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు

## ఇల్లెందు సీఎం సభ సైడ్‌లైట్స్

- మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రజలు సభా ప్రాంగణానికి రావడం ప్రారంభించారు.
- మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజలు సభకు తరలివచ్చారు.
- సభా ప్రాంగణంలో మరోవైపు వేదికపై నిర్వహించిన ధూంధాం కార్యక్రమం ఆకట్టుకుంది.
- సుమారు 85 వేల ప్రజలు మంది సభకు హాజరయ్యారు.
సీఎం కేసీఆర్ హెలికాప్టర్ సభా ప్రాంగణ సమీపంలో దిగుతుండగా జనం కేరింతలు కొట్టారు.
- కుర్చీల మీద నించొని సీఎం రాకను ఎదురుచూశారు.
- సాయంత్రం 4:04 గంటలకు సీఎం హెలీకాప్టర్ హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయింది.
- 4:13 గంటలకు సీఎం కేసీఆర్ సభా వేదికపైకి చేరుకున్నారు.
- 4:22 గంటలకు ప్రసంగం మొదలుపెట్టిన సీఎం కేసీఆర్.. 4:45 గంటలకు ముగించారు.
- 'రైతుబంధు కావాలా? వద్దా? అని సీఎం కేసీఆర్ అడగగానే ప్రజలంతా చేతులెత్తి 'కావాలి' అంటూ గట్టిగా నినదించారు.
- 'మేం ఢిల్లీ గులాములం కాదు.. ప్రజలే మాకు బాసులు..' అని సీఎం అనగానే ప్రజలంతా కరతాళధ్వనులు వినిపించారు.
- 'హరిప్రియ నాకు బిడ్డ లాంటిది.. నా బిడ్డ కోరిన తరువాత కాదనే పరిస్థితి కాదు..' అనగానే ప్రజలంతా చప్పట్లు కొట్టారు.

# గులాబించిన బోగ్గుట్ట

### ఇల్లెందు ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్
### సభకు లక్షలాదిగా తరలివచ్చిన జనం
### జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు

దారులన్నీ బొగ్గుట్ట బాటపట్టాయి. నలుదిక్కులా గులాబీ శ్రేణులే దర్శనమిచ్చాయి. మదినిండా అభిమానంతో లక్షలాదిగా జనం తరలిరావడంతో సభా ప్రాంగణం నిండిపోయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెంలో బుధవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సీఎం కేసీఆర్ ప్రసంగం కొనసాగుతున్నంతసేపు ఓపికగా విన్న ప్రజలు ఉత్సాహంతో చప్పట్లు కొట్టారు. ఉమ్మడి పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడిపోయిన నియోజకవర్గాన్ని ఇంతగా అభివృద్ధి చేసిన విద్యావంతురాలు, బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. సభకు హాజరైన జనం 'జై కేసీఆర్.. జైజై కేసీఆర్' అంటూ నినాదాలు చేయడంతో సభా ప్రాంగణం హోరెత్తింది.

- ఇల్లెందు, నవంబర్ 1



వేదికపై గిరిజన కళాకారుల నృత్యాలు





పాటలు పాడుతున్న కళాకారులు



కొమ్ము పాగా ధరించిన చిన్నారి



సభలో యువతుల సందడి



ఇల్లెందు సభకు భారీగా హాజరైన జనం